# నవభూమి

హైదరాబాద్

30 ఏప్రిల్,2025 బుధవారం|పేజీలు:5

www.epaper.navabhoomi.in




# వరంగల్ సభతో కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరు తప్పదు
- సిఎం రేవంత్ రెడ్డికి నక్సల్స్ సమస్య పట్టదా?
- మంత్రి సీతక్కకు నక్సల్స్ సమస్య పట్టించుకోదా
- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**హైదరాబాద్ - ఏప్రిల్ 29: (నవభూమి ప్రతినిధి)** గరంలోని తెలంగాణ భవన్‌లో రజతోత్సవేడుకల విజయవంతంపై కాంగ్రెస్ నాయకుల పిచ్చి ప్రేలాపనలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత గులాబీ జెండాకు, బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు కెసిఆర్ కి, కేసీఆర్ ప్రభుత్వానికి మాత్రమేదక్కుతుందన్నారు రజతోత్సవ వేడుకల సభ విజయవంతంతో కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు నమ్మినట్లు మరో మారు స్పష్టమైన సంకేతాలు వెళ్ళాయని, తెలంగాణ ప్రజల బాధలను, కష్టాలను తన వాణి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తే కెసిఆర్ స్పష్టత లేదని సీఎం, మంత్రులుఅనడంహాస్యాస్పదం.

కెసిఆర్ ఉపన్యాసాన్ని వివిధ మాధ్యమాల ద్వారా కోటిన్నర మంది ప్రజలు వీక్షించారంటే, వారిపై ప్రజలకు ఉన్న విశ్వసనీయత, క్రేజ్, కెసిఆర్రి ఇమేజ్ ఏ స్థాయిలో ఉందనేది స్పష్టమవుతుంది. కెసిఆర్ కి సరితూగే నాయకుడు తెలంగాణలోనే లేరు.

రజతోత్సవ సభ విజయవంతంపై కాంగ్రెస్ నాయకుల మాటలు చూస్తుంటే మీరు పర్వతం ముందు పిచ్చికుక్కలు మొరిగినట్టు ఉంది. మీరు ఎన్ని మాటలు మాట్లాడిన పేరు పర్వతం విలువ తగ్గదు. శునకాలు, శునకాలుగానే ఉంటాయి. కెసిఆర్ ప్రజలు అనుకుంటున్న విషయాలనే చాలా క్లారిటీగా వివరించడం జరిగింది. వారి ప్రశ్నలకు, మాటలకు సమాధానం చెప్పలేక ఈ విధంగా మొరుగుతున్నారు. కెసిఆర్ కి స్పష్టత లేదు అని సీఎం రేవంత్ రెడ్డికి నక్సల్స్ సమస్య పరిష్కారంలో జరిగిన సమావేశంలో ఏమేమి తీర్మానాలు చేశారో అసలు కనీస అవగాహన లేదు. ఆపరేషన్ కగార్" అప్రజాస్వామికం వారితో శాంతి చర్చలు జరగాలని కెసిఆర్ చెప్పిన తర్వాతనే సీఎం రేవంత్ రెడ్డి జానారెడ్డి, కేశవరావు గార్లను పిలిపించుకొని సూచనలు తీసుకుంటామనడం పై వారి అవగాహన, బాధ్యత స్పష్టమైంది. నక్సల్స్ సమస్యలు తెలిసిన మంత్రి సీతక్కనక్సల్స్ అని అనుకున్నాం. కానీ ఎవరి మెప్పు కోసమో ఆమె కూడా సమస్యపరిష్కారానికికృషిచేసినట్లుగా కనిపించట్లేదు. ఏమి మాట్లాడాలో అర్థం కాక పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏమి చేశారని అడిగే మీరు అసలు సంవత్సన్నర కాలంలో మీ వాగ్దానాలను ఎంత వరకు పూర్తి చేశారో ప్రజలకు తెలియజేయాలి.

ఏమి చేశారు, ఏమి చేశారు అని అనే మీరు సమీక్షలు నిర్వహించే పోలీస్ కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్, మీ ఊహల నగరమైన 4%ష్ట్ర% సిటీకి స్థలాన్ని సేకరించింది కేసీఆర్ . కెసిఆర్ ఏం చేశారంగంలో సీఎం కే మినిమం కామన్ సెన్స్ లేదు. అందాల పోటీలపై ముఖ్యమంత్రికి సమీక్షించే సమయం ఉంటుంది కానీ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల బాధలు, సాగునీరు, నీటి సరఫరా పై సమీక్షించేందుకు సమయం ఉండదు .

హైదరాబాద్ నగరంలో నీటి సరఫరా లేదు, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదు. ఆఫీస్ లీస్ స్పేస్ రంగంలో దేశంలోనే హైదరాబాద్7వస్థానానికిపడిపోయింది.ఇంటి గృహాల అమ్మకాలలో 49 శాతానికి పడిపోయింది. దీనికి కారణం నీ అసమర్ధ పాలన, చేతగానితనం కాదా...? ప్రభుత్వం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది. తెలంగాణ పెన్షనర్స్ %డ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గతంలో హైదరాబాద్ నగరంలో రెండు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి అందులో 1.60 - 1.70 లక్షల ఇళ్లను పంపిణీ చేశాం. వారికి కనీస వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లేనివారికి నోటీసులు ఇస్తున్నారు. ఖాళీగా ఉన్న ఇండ్లకు మళ్లీ రంగులు వేసి ఇందిరమ్మ ఇళ్ల పేరిట తిరిగి పంపిణీ చేయాలని చూస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తట్టాడు మట్టి తీయలేదు, పనులు ప్రారంభం కాలేదు. మేము పట్టించి ఇచ్చిన ఇళ్లకు మాత్రం నోటీసులు ఇస్తున్నారు. వెంటనే ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం బంద్ చేసి మౌలిక వసతులు కల్పించాలి. అందాల పోటీలపై కాదు. ప్రజా సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తే ప్రజలు ఇబ్బంది పడకుండా, బాగుపడతారు. చివరి ఆరు నెలలు ప్రభుత్వ పనితీరుకు రెఫరెన్స్ అంటున్న సీఎం గారు అంటే ఈ నాలుగున్నర ఏళ్ళు పనిచేయమని చెప్పకనే చెబుతున్నారు అప్పటివరకు దోచుకుంటాం, రాసుకుంటాం, త్వరలో పంచుకుంటాం, తిరిగి అధికారంలోకి వస్తాం అనే ఆశల పల్లకిలో సీఎం విహరిస్తున్నారు అనే విధంగా ఉంది.

హైదరాబాద్ నగరంలో, గ్రామాలలో నేటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రజా సమస్యలపై సమీక్షల నిర్వహించకుండా అందాల పోటీలపె ్కమిష న్నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. మొదలు ప్రజాసమస్యలపై సమీక్షలు నిర్వహించండి. ఆ తర్వాత మీరు అందాల పోటీలపై సమీక్షల నిర్వహించుకుంటారో, లేక మీ పార్టీ నాయకులే పోటీలో పాల్గొంటారో నీ ఇష్టం. 2014 కి ముందు పరిస్థితులు మళ్లీ వచ్చాయి. ప్రజా సమస్యలపై సమీక్షలు నిర్వహించకుండా చేతులు దులుపుకుంటాము, ఇలాగే పాలను కొనసాగిస్తామంటేమాత్రంబాధ్యతాగల ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- నేడు శేరిలింగంపల్లి జడ్సీ కార్యాలయంలో సమావేశం
- శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 29:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం-2025పై 30వ తేదీన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ కె.వెంకా రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాలులో బుధవారం ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ సూచించారు.

# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

- మంత్రి పొంగులేటి విసుర్లు



**హైదరాబాదు -నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 28:** కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మాజీ సీఎం కేసీఆర్ తట్టుకోలేక పోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. మళ్లీ అధికారం కోసం కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇవాళ( మంగళవారం) లింగంపేట్ మండలం షెట్‌పల్లిలో భూ భారతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. భూ భారతి చట్టం పేదలకు చుట్టమని తెలిపారు. భూ భారతి చట్టాన్ని 9 నెలలు మేథోమధనం చేసి రూపొందించామని అన్నారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ సర్కారు లక్ష్యమని తెలిపారు. ధరణి చట్టంలో నాడు ఎలాంటి రూల్స్ లేవని చెప్పారు. భూ భారతి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ధరణితో రైతులు కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణితో ఏర్పడ్డ భూ వివాదాలన్నీ భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కింది స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే స్పెషల్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. సర్వే అధికారులు లేనందున చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. త్వరలో 6 వేలమంది ప్రైవేటు సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. పాస్‌బుక్‌లో సర్వే మ్యాప్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పైలెట్ గ్రామాల్లో జూన్ 2వ తేదీ నాటికి వందశాతం భూ సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పారు. జూన్ 2వ తేదీ నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు అన్ని మండలాల్లో భూ వివాదాల పరిష్కారమవుతాయని తెలిపారు. మే 5వ తేదీ లోగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని.. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రాబోయే ఐదేళ్లు 20 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. తరతరాల నుంచి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు

# తెలంగాణ హైకోర్టుకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** భూదాన్ భూముల వ్యవహారంలో ముగ్గురు ఐపీఎస్‌లు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. భూదాన్ వ్యవహారంలో సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లారు ఐపీఎస్ అధికారులు. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. సింగిల్ బెంచ్ తీర్పుపై ఐపీఎస్‌లు మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా అప్పీల్ దాఖలు చేశారు. కాగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే 182,194,195 లో భూదాన్ భూముల విషయంలో కొంత కాలంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ భూముల్లో మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ అక్రమంగా లే అవుట్ చేసి అమ్మకాలు జరిపారు. భూదాన్ భూముల వ్యవహారంపై ఇటీవల హైకోర్టు విచారణ జరిగింది. ఉన్నతాధికారులకు పాత్రపై విచారణ జరిపించాలని హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. 50 ఏళ్లకుపైగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అధికారులు కబ్జా చేయాలని చూస్తున్నారని బిర్లా మహేశ్ పిటిషన్ వేశారు. రెవెన్యూ అధికారుల సాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములు బదలాయింపు చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ భూముల వ్యహారంలో మాజీ సీఎస్ లు, మాజీ డీజీపీలు, సీనియర్ ఐఏఎస్ లు, సీనియర్ పోలీసు అధికారుల పాత్రపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సీబీఐ, ఈడీ విచారణ చేస్తేగాని వాస్తవాలు బయటికి వచ్చేలా లేవని హైకోర్టు వ్యాఖ్యలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈడీ, సీబీఐలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే నవీన్‌మిట్టల్, మహేశ్ భగవత్, డాక్టర్ జ్ఞానముద్ర వంటి 26 మంది కీలక ప్రభుత్వ అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు హైకోర్టులో అప్పీలు చేశారు. మరోవైపు హైకోర్టు ఆదేశాలతో భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో పలు చోట్ల ఈడీ సోదాలు నిర్వహించింది. మొత్తం 13 చోట్ల ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వ్యాపారవేత్త మునావర్ ఖాన్ ఇల్లు, ఆఫీసులు, బంధువుల ఇళ్లలో తనిఖీలు జరిపింది. మునావర్‌కు చెందిన 40 వింటేజ్ కార్లు సీజ్ చేసింది. మునావర్ ఇంట్లో భారీగా భూదాన్ భూముల పత్రాలు స్వాధీనం చేసుకుంది. మునావర్ భూ లావాదేవీల పత్రాలను ఈడీ సీజ్ చేసింది. వందల ఎకరాలను కబ్జా చేసి రియల్టర్లు, అధికారులకు అమ్మకం జరిపినట్లు ఈడీ గుర్తించింది

# నేత్రదానం చేయడం అభినందనీయం

### ప్రముఖ సంఘ సేవకులు అల్లం పాండురంగారావు

### ఇద్దరికి చూపు ప్రసాదించిన కుంట రాజమణి



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 28:** నేత్రదానం చేసి అందులోకు చూపు ప్రసాదించడం అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు నేత్రదాన సంచాలకర్త అల్లం పాండురంగారావు అన్నారు. బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి, రాజేందర్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుంట రఘుపతి రెడ్డి తల్లి కుంట రాజమణి (83) పరమపదించారు. మరణానంతరం తన కళ్ళను దానం చేయాలనే తన మాతృమూర్తి కోరిక మేరకు ఆయన నేత్రదాన సంచాలకర్తలు అల్లం పాండురంగా రావు, పులిపాటి సుధాకర్ లను సంప్రదించారు. వారి కోరిక మేరకు ఆమె కళ్ళను ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను అల్లం పాండురంగారావు, పులిపాటి సుధాకర్ అభినందిస్తూ ఇద్దరు అంధులకు చూపు కలిగించినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ నేత్రాలను దానం చేసి అంధులకు చూపు ప్రసాదించాలని సంఘ సేవకులు అల్లం పాండురంగారావు కోరారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 29(నవభూమి ప్రతినిధి)-** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. గత పదేళ్ల కాలంలో ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరిచామని, రానున్నరోజుల్లోకూడానియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు.

# ఘనంగా టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ఏన్కూర్, నవభూమి ఏప్రిల్ 29 :** తెలంగాణ జన సమితి 7 ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఏన్కూర్‌లో జిల్లా కన్వీనర్ వర్ధ బోయిన బాబు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక తెలంగాణ ఆకాంక్షలు కోసం తెలంగాణ జన సమితి ఏర్పడిందన్నారు. సామాజిక తెలంగాణ ఏర్పడే వరకు, తెలంగాణ ఉద్యమకార్లకు న్యాయం జరిగే వరకూ టీజేఎస్ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎల్ నరసింహారావు,వి మోహన్ రావు, గణేష్,దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

- పహల్గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటింపు
- కుత్బుల్లాపూర్ ఇన్చార్జి వర్గం సమావేశానికి డుమ్మా





**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** యోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు హరి వర్దన్ రెడ్డి ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఏఐసీసీ, సిడబ్ల్యూసిఅగ్రనాయకులసమావేశంలో తీసుకున్న సంఘటీత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాల నేపథ్యంలో ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ అబ్సర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి దుర్గం భాస్కర్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి గార్ల అధ్యక్షతనఏర్పాటుచేసినకుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జమ్మూకాశ్మీర్ లోని పహాల్గామ్ ఉగ్రదాడిలో అమాయకపు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనంపాటించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది కాబట్టి ప్రతి కార్యకర్త పదవుల కోసం కాకుండ పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నపార్టీ సంస్థాగత నిర్మానంలో,కమిటీల ఏర్పాటులో క్షేత్రస్థాయిలో పరిశీలించి బస్తి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ప్రతిష్టాత్మక నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియ గాంధీ , మల్లిఖార్జున్ ఖార్గే , రాహుల్ గాంధీ గార్ల ఆధ్వర్యంలో సిడబ్ల్యూసి సమావేశంలో సంఘటీత్ సాల్ లో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ పునరనిర్మాణం, కాంగ్రెస్ పార్టీ బలోపేత నిర్ణయాలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు ఉన్నత పదవులు ధక్కేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపిలు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కార్పొరేటర్స్,మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు

# జేఎన్టీయూహెచ్ జేఏసీ నూతన మహిళా కమిటీ ఎన్నిక



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మహిళ కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలిగా డి. రచన, ఉపాధ్యక్షులుగా వి. రచన. సంధ్యా, కార్యవర్గ అధ్యక్షురాలిగా జాహ్నవి, సుష్మిత, సెక్రటరీలుగా శిరీష, శ్రావంతి, జనరల్ సెక్రటరీలుగా సాహితి ప్రియ, సుప్రియ, భార్గవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఐశ్వర్య, శివాని, టెక్నికల్ సెక్రటరీ రిహారిక, సోషల్ సర్వీస్ సెక్రటరీ మధురిమ, కోఆర్డినేటర్లుగా స్ఫూరిత ఎంఎస్సీ, కె. శరణ్య, సింధు, సోషల్ మీడియా ఇంచార్జి స్నేహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సౌజన్యలను ప్రకటించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ హెచ్ జేఏసీ చైర్మన్ డా. బొట్ల బిక్షపతి మాట్లాడుతూ జేఎన్టీయూ హెచ్ జేఏసీ మహిళా కమిటీ సభ్యులు విద్యార్థులకు, యూనివర్సిటీ అధికారులకు అనుసంధానంగా పనిచేస్తు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యకు యూనివర్సిటీ అభ్యున్నతికి పాటు పడేందుకు మహిళా కమిటీ సభ్యులు విద్యార్థులతో మమేకమై మహిళా సాధికారత సాధించి అందరికీ ఆదర్శంగా పనిచేస్తారని తెలిపారు

# తప్పిపోయిన చిన్నారి సురక్షితం

- సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కుటుంబ సభ్యులకు అప్పగించిన కెపిహెచ్బి పోలీసులు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 29, (నవభూమి ప్రతినిధి) :** తప్పిపోయిన చిన్నారిని కేపీహెచ్ బీ పోలీసులు కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సంఘటన కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కేపీహెచ్ బీ రోడ్ నంబర్ 2 ప్రాంతంలో సోమవారం ఓ చిన్నారి అనుకోకుండా కుటుంబ సభ్యుల నుండి తప్పిపోయింది. స్థానికులు గమనించి ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది ప్రాంతమంతా గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారి వివరాలను సమగ్రంగా సేకరించిన పోలీసులు, అదృశ్యమైన బాలికను గుర్తించి కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. పోలీసులు చిన్నారి తల్లిదండ్రులను ట్రేస్ చేసి, వారిని స్టేషన్‌కు పిలిపించి, తమ చిన్నారిని స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో వ్యవహరించిన పోలీస్ బృందం, బాలికను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించడంలో విజయం సాధించింది. ఘటనకు సంబంధించి బంధుత్వం, గుర్తింపు అంశాలను పూర్తి స్థాయిలో ధృవీకరించిన తరువాతే అప్పగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు, బంధువులు పోలీసుల సేవలను మెచ్చుకుని కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసుల మానవతా ధోరణి, బాధ్యతాయుతంగా వ్యవ హరించిన తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఐ రవికుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మచ్చు బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ 27వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

### చండీయాగం ప్రత్యేక పూజలు







**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 29:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ 27వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అల్వాల్ లో అయన నివాసం లో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా చండీయాగము నిర్వహించారు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ , త దితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పౌరోహితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు

## బిఆర్ఎస్ కార్యకర్త మృతి.. నివాళులర్పించిన మల్లారెడ్డి



**మేడ్చల్- ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మండలం మైసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మహేంద్ర చారి అకాల మరణంచెందారు.విషయంతెలుసుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి మహేంద చారి పార్దివా దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లలకు కుటుంబ సభ్యులకు అన్ని విధాలా ఆదుకుంటామని మహేంద్ర కుటుంబనికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ తదితరులున్నారు

## హైదరాబాద్‌లో ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టెస్టింగ్ ఛాలెంజ్ ఘనవిజయం




**హైదరాబాద్, ఏప్రిల్ 29, (నవభూమి):** ఐస్ క్రీం ప్రియులకు మధురమైన అనుభూతి కలిగించిన 'ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్'ను హై బిజ్ టీవీ %఑% ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లోని నెక్స్ ప్రీమియా మాల్‌లో నిర్వహించాయి. కళ్లకు గంతలు కట్టి ఐస్ క్రీం రుచి చూస్తూ ఫ్లేవర్‌ను గుర్తించే వినూత్న పోటీలో చిన్నా, పెద్దా తేడా లేకుండా 1000 మందికిపైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నటి, నిర్మాత సుమయా రెడ్డి, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం వైస్ చైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈవెంట్‌లో ప్రముఖ ఆర్జే శేఖర్ బాషా, నటి శ్వేతా వర్మ, హై బిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజ్ గోపాల్, డాక్టర్ జె. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. విజేతలుగా శృతి లక్ష రూపాయల క్యాష్ ప్రైజ్, విధాత్రి 50 వేల రూపాయలు, యశస్వి 25 వేల రూపాయలు గెలుచుకున్నారు. అదనంగా లక్కీ డ్రా ద్వారా ఎంపికైన 25 మందికి కూడా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ ఐస్ క్రీం అనేది జీవితంలో మధురమైన భాగమని, ప్రత్యేక సందర్భాలకే కాకుండా ఎప్పుడైనా తినదగ్గ ఆహారమని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని గుర్తించేట్టువంటి నేడు, ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్‌కు పెరుగుతున్న ఆదరణను ప్రశంసించారు. ఈవెంట్‌లో ఐస్ క్రీం స్టాల్స్‌తో పాటు ఫుడ్ కోర్ట్స్ ఏర్పాటు చేసి, కుటుంబ సమేతంగా సందడి చేసే వాతావరణం కల్పించారు. ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్ వినూత్నంగా, ఉల్లాసంగా సాగిందని పాల్గొన్న కాంటెస్టెంట్స్ ప్రశంసించారు. హై బిజ్ టీవీ ప్రతీసారి కొత్తగా మలుచుకునే ఈవెంట్లను చేపడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు జరగాలని కోరుకున్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్లలో టాటా ఏఐజీ 3 రెట్ల వృద్ధి



**వరంగల్, ఏప్రిల్ 29, (నవభూమి):** టాటా వరంగల్: టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో మూడు రెట్లు వృద్ధి సాధించినట్లు ప్రకటించింది. గత ఏడాది మొత్తం 82,000 పైగా పాలసీదారులకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీని అందించింది.

ఆరోగ్య బీమా విస్తరణలో జాతీయ సగటుతో పోలిస్తే తక్కువగా ఉన్న ఈ మార్కెట్లలో విశ్వసనీయమైన ఆరోగ్య బీమా సేవలపై పెరుగుతున్న డిమాండ్‌ను ఇది ప్రతిబింబిస్తోంది.పటిష్ట నెట్‌వర్క్, సేవల విస్తరణ హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, కరీంనగర్, నెల్లూరు వంటి ప్రధాన నగరాల్లో కీలక కార్యాలయాలతో పాటు, మొత్తం 51 జిల్లాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఈ సంస్థకు ప్రస్తుతం 1600కు పైగా ఆసుపత్రులతో కలిగిన నెట్‌వర్క్ ఉంది. 14,500 మంది బీమా అడ్వైజర్ల ద్వారా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో కష్టమర్లకు వైద్య బీమా సేవలు చేరవేస్తోంది. దీంతో ఆదాయావకాశాలు కూడా లభిస్తున్నాయి. మెడికేర్ సెలెక్ట్' కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం వైద్య సేవల ధరలు పెరుగుతున్న తరుణంలో వినియోగదారులకు సహాయ పడేందుకు 'మెడికేర్ సెలెక్ట్' పేరిట కొత్త హెల్త్ పాలసీని ప్రారంభించింది. తక్కువ ప్రీమియంతో, ఏ వయస్సు వారికైనా అనువుగా ఉండేలా దీన్ని రూపొందించారు. జీవితకాల యంగ్ ఫ్యామిలీ డిస్కౌంట్, 7.5% శాలరీ డిస్కౌంట్ లాంటి ప్రత్యేక ఫీచర్లు అన్ని ఆదాయ వర్గాల వారికీ ఉపయోగపడతాయి.ఆరోగ్య సమస్యల పెరుగుదలపై సమర్థ పరిష్కారం, గత మూడేళ్లలో క్యాన్సర్ చికిత్సల ఖర్చులు 25% పెరగగా, సగటు ట్రీట్మెంట్ వ్యయం రూ.1.6 లక్షలకు చేరుకుంది. ఈ నేపథ్యంలో మెడికేర్ సెలెక్ట్ పథకం వినియోగదారులకు ఆర్థిక భద్రత కల్పించనుంది

## ప్రతి ఒక్కరు దేశభక్తి, మానవత్వ విలువలను పాటించాలి

- రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్
- రాందేవ్ రావు ఆసుపత్రి, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ
- ఉగ్రవాదం దేశ శాంతి భద్రతలకు ప్రమాదకరం
- 75 అడుగుల జాతీయ జెండాతో ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన శాంతి ర్యాలీ





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 , (నవభూమి ప్రతినిధి) :** ప్రతి ఒక్కరు దేశభక్తి, మానవత్వ విలువలను పాటించాలని రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడంపై రాందేవ్ రావు ఆసుపత్రి, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదాన్ని దేశం నుండి నిర్మూలించాలంటూ ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, పలువురు ప్రముఖులు కోరారు. ఈ కార్యక్రమానికి రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉగ్రవాదం మానవత్వానికి వ్యతిరేకం. మతాలు వేర్వేరు అయినా మనమంతా భారతీయులమే అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారికి దేశంలో స్థానం ఉండదన్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డా. కమలాకర్ మాట్లాడుతూ, 'దేశ రక్షణ వ్యవస్థ మరింత బలపడాలంటే, సైనికులకు ప్రత్యేక అధికారాలు కల్పించాలన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి పారేయాలన్నారు. డా. ఛాయాదేవి మాట్లాడుతూ ఉగ్రవాదం దేశ శాంతి భద్రతలకు ప్రమాదకరమని, ఇది సామాజిక సంఘటనా వ్యవస్థను దెబ్బతీస్తోందన్నారు. కుముదిని దేవి కాలేజ్ సీఈఓ డా. యోబు మాట్లాడుతూ ఏ మతం అయినా హింసను ప్రోత్సహించకూడదు. మానవత్వం అన్నదే మతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సీనియర్ సభ్యురాలు శిరీష అంబల్ల మాట్లాడుతూ మతాలు వేర్వేరు అయినా మనుషులంతా ఒక్కటే. దేశాన్ని విభజించే విధంగా ఎవ్వరూ ప్రవర్తించకూడదన్నారు.75 అడుగుల జాతీయ జెండాను చేతబట్టి ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు ర్యాలీ చేపట్టి ఉగ్రవాదాన్ని ఖండించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన అమాయకుల ఫోటోల ఎదుట కొవ్వొత్తులు వెలిగించి మౌన ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# గాగ్లిల్లాపూర్‌లోని రామ్‌కి డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** మెడ్చల్ జి ల్లా అదనపు కలెక్టర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రాధికా గుప్త ఈరోజు గాగిల్లాపూర్ తండా లోని రామ్ కి డంపింగ్ యార్డ్ ని సందర్శించారు దుండిగల్ మునిసిపాల్టీ లో విలువడే చెత్త ను ప్రాసెసింగ్ చేయటానికి తగు సూచనలు చేశారు, అదేవిధంగా డంపింగ్ యార్డ్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ , నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ అదేవిధంగా గండి మైసమ్మ దుండిగల్ , బాచుపల్లి తహసిల్దార్ గార్లు పాల్గొన్నారు

# ఇటుక బట్టీ యాజమాని నిర్లక్ష్యం: కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి



**మేడ్చల్- ఏప్రిల్ 29: ( నవభూమి ప్రతినిధి)** మెడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి శివారులోని ఓ ఇటుక బట్టీలో కరెంటు షాక్ తో వ్యక్తి మృతి చెందాడు. ఇటుక బట్టి వ్యాపారి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలయింది. పెట్బషీర్ బాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుండ్ల పోచంపల్లి శివారులోని నూజివీడు సీడ్స్ బ్యాక్ సైడ్ లో ఉన్న ఇటుక బట్టి తయారు చేసే స్థలం వద్ద విద్యుత్ షాక్ తో కాపురి చాన్ కట్ట ( 32) అనే ఒడిస్సా కి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటుకల తయారీ కోసం మట్టిని నీటితో తడపడానికి మోటర్ ను వేసి తిరిగి బంద్ చేయడానికి కోసం వెళ్లినప్పుడు విద్యుత్ షాక్ తగిలింది. ఇటుక బట్టి యజమాని సాంబశివరావు నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని పెట్ బషీర్బాగ్ పోలీసులు తెలిపారు. స్టార్టర్ మోటర్ ను తడి ప్రదేశంలో పెట్టడం వల్ల విద్యుత్ ఘాతం జరిగిందని పోలీసులు తెలిపారు. నాలుగు నెలల క్రితం ఇటుక బట్టి తయారు చేయడం కోసం ఒరిస్సా నుండి తన కుటుంబ సభ్యులతో పాటు భార్య ఇద్దరు పిల్లలతో గుండ్ల పోచంపల్లి కి వచ్చారు. రోజు మాదిరిగా సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో ఇటుకల తయారీ కోసం మోటర్ ను వేయగా ఈ ఘటన చోటు చేసుకుందని మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు

# కొత్తగూడెం తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఎన్నిక

**కొత్తగూడెం ఏప్రిల్ 29 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం కొత్తగూడెం కార్యవర్గం ఖమ్మం రిజిస్టర్ ఆఫ్ సొసైటీస్ లో రిజిస్టర్ చేశారు. ఈ మేరకు కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా బండి ధర్మారావు, ఉపాధ్యక్షుడు గంగాధర రావు, ప్రధాన కార్యదర్శి బండి ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి దాలి హరిబాబు, కోశాధికారి అర్జీ రాందాస్, కార్యవర్గ సభ్యులు కళ్యాణి మోహన్ రావు, బండి సాంబాశివరావు, కోన వెంకటేష్, దుర్గాప్రసాద్ కళ్యాణి, ధర్మరాజు జమ్మ, సలహాదారులు బండి గణేష్, ఏడుకొండలు బంగారి లు నియమితులయ్యారు

# ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగం

## ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచెస్ పోటీలలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో మెడల్స్ సాధించిన క్రీడాకారులు ఈరోజు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్నిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను మెడల్స్ సత్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూఆత్మ రక్షణకు మాత్రమే యుద్ధకళలను ప్రదర్శించినట్లయితే విద్య సంపూర్ణంగా పూర్తి చేయగలమని, అదేవిధంగా గురువుల పట్ల కూడా అంతే వినయంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళ చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుడోకాయ్ వ్యవస్థాపకుడు కామేశ్వరరావు కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్ రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ కుమార్, చాలా హరీ రామ్ చంద్ర శేఖర్, అంకుష్, వందన, సోహన్ వీర్, అనీల్, ప్రణీత్ రెడ్డి, కేశిరెడ్డి, వేదాన్ష్, నాగ సాయి, దేవ్ చరణ్, విశాల్, హరినాన్షి, త్రివేద్, దుర్గ, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు









# గొర్రెల, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ ఇవ్వాలి

## ■ జిఎంపిఎస్ అధ్యక్షులు మేకల కుమార్ డిమాండ్

**మేడ్చల్ - ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** గొర్రెల మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల కుమార్, ఎక్కలదేవి కొమురయ్య డిమాండ్ చేశారు.జీఎంపీస్ మేడ్చల్ మండల రెండవ మహాసభను మేడ్చెల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల కుమార్, ఎక్కలదేవి కొమురయ్య మాట్లాడుతూ జి ఎం పి ఎస్ కమిటీ అనేక సమస్యల పైన పోరాటం చేసిందని ఇప్పుడున్న పరిస్థితిలో గొర్రెల మేకల పెంపకం దారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గొర్రెలు మేకలు మేపడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం సబ్సిడీ మీద దాన సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గొర్రెల మేకలకు మూడు నెలలకు ఒకసారి నట్టలనివారణమందులుతాగించాలని, ఆసుపత్రిలో వ్యాక్సిన్లు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని పశువైద్యశాలను ఉదయం 7 గంటల నుండి ప్రారంభించేయల మార్పు చేయాలని 50 సంవత్సరం దాటిన గొర్రెల కాపరికి రూ 5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు.



వివిధ ప్రమాదంలో చనిపోతున్న గొర్రెల కాపరికి 10 లక్షల ఎక్స్గ్రేషన్ ప్రభుత్వం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం ఎన్ఎల్ఎం పథకంలో గొల్ల కురుమ యువతకు 50 శాతం రిజర్వేషన్లు గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మేడ్చల్ జిల్లా కేంద్రంలో పెట్టాలి డిమాండ్ చేశారు. అనంతరం మేడ్చల్ మండలం నూతన కమిటీని 25 మందితోని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సల్ల పెద్ద కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కౌడి శ్రీశైలం, గౌరవ అధ్యక్షులుగా బుల్లి వెంకటేశం ఉపాధ్యక్షులుగా కురుమ పర్వతాలు,మాసిని మల్లేష్, సందపురం మల్లేష్ ఎర్రోళ్ల అశోక్ ఎన్నికయ్యారు.

# ట్యూషన్ టీచర్‌పై పోలీసులకు ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 29:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పీ ఎస్ పరిధిలో ట్యూషన్ టీచర్ నిర్వాకం విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థి తన ఇంట్లో నుండి దొంగతనం చేసి నగదు తీసుకువచ్చినా విద్యార్థిని మంద లించకుండా ఫోన్ కొనిచ్చిన ట్యూషన్ ఉపాధ్యాయుడి సందీప్ నిర్వాకం.. దింతో బాలుడి తండ్రి పోలీసులను ఆశ్రయించాడు.. ఈ సంఘటన జీడిమెట్ల పియస్ పరిధిలో జరిగింది 7 తరగతి చదువుతున్న విద్యార్థి ఇంట్లో దొంగతనం చేసి డబ్బును టీచర్ సందీప్‌కు ఇచ్చాడు.. రీసెంట్‌గా ఐఫోన్ సైతం ట్యూషన్ టీచం కు ఇచ్చాడు.. నాకు ఐ ఫోన్ వద్దు, డబ్బులు కావాలని చెప్పడంతో ఫోన్ ను విద్యార్థి అమ్మకానికి పెట్టాడు. మొబైల్ షాప్ ఓనర్ తండ్రికి సమాచారం ఇచ్చాడు. విషయం తెలిసి బాలుడి తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదుచేసాడు..పిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని యస్.ఐ నిర్లక్ష్యంగా ప్రవర్తించాడని బాలుడి తండ్రి వాపోతున్నాడు.దింతో బాలుడి తండ్రి ట్యూషన్ టీచర్ పై చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్సీ లో ఫిర్యాదు చేసాడు..బాలుడు తండ్రి కమల్ జైన్ ఆరోపణలనుతోసిపుచ్చిన సిఐ ఈ విషయం పై కేసు నమోదు చేశామని మాట్లాడడానికి సమాచారం ఇవ్వడానికి సిఐ నిఖకరించారు.

### ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన శ్రీతేజ్

గత ఏడాది డిసెంబరులో హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్, దాదాపు ఐదు నెలల సుదీర్ఘ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు.సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా ఉండటంతో, వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేసి, తదుపరి సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని సూచించారు. 'పుష్ప-2' చిత్రం ప్రచార కార్యక్రమంలో జరిగిన ఈ దురదృష్టకర సంఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మరణించిన విషయం తెలిసిందే.

## వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 29,(నవభూమి ప్రతినిధి) :** మియాపూర్ సత్యభారతి కన్వెన్షన్ సెంటర్‌లో ఉప్పల చంద్రశేఖర్, శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన వేడుకలు ఆహ్లాదకరంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి కుమార్తె అక్షిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై దంపతులను అభినందించిన అనంతరం చిన్నారి అక్షితకు ఆశీర్వాదం చేశారు. ఆమె భవిష్యత్తు గొప్పదై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మేడ్చల్ - ఏప్రిల్ 29: (నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మండలం రాజ్ బొల్లారం తాండ కు చెందిన దిరావత్ సక్కుబాయి కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 49,500 రూపాయల చెక్కును మాజీ మంత్రి ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆసరాగా నిలుస్తుంది అన్నారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు మాలోత్ రవి నాయక్, గుగులోత్ రాజేందర్ నాయక్ దిరావత్ బాలరాజ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మండల యూత్ ప్రెసిడెంట్ హరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ప్రక్రియ షురూ

**మేడ్చల్ - ఏప్రిల్ 29: (నవభూమి ప్రతినిధి)** ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ప్రక్రియ షురూ అయింది. ఈ మేరకు మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్, మేడ్చల్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ప్రక్రియ ఎలా సాగుతుంది అనే అంశంపై జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్రువీకరణ అంశాల జాబితాలో అంశాలు అన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సామా జగన్‌మోహన్ రెడ్డికి నివాళి

**మేడ్చల్- ఏప్రిల్ 29: (నవభూమి ప్రతినిధి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా చింతల్ శాఖ అధ్వర్యంలో చైతన్య కాలేజ్ లో సామా జగన్‌మోహన్ రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం నడిబొడ్డున జాతీయ పతాకానికి జరిగినఅవమానానిఎదిరించిప్రాణాలర్పించిన మొట్టమొదటి జాతీయవాది సామా జగన్‌మోహన్ రెడ్డిన అని కొనియాడారు. 1980వ సంవత్సరం జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున కాకతీయ విశ్వవి కూడాద్యాలయంలో వైస్‌ఛాన్సలర్, ప్రొఫెసర్ల సమక్షంలో జాతీయజెండానుఎగురవేయనీయకుండా ఆర్ఎస్‌యూ కార్యకర్తలు అడ్డుకున్నారని, ఈ దేశద్రోహాన్ని సహించలేక సామా జగన్మోహన్ రెడ్డి ఆర్ ఎస్ యూ కార్యకర్తల చేతిలో నుంచి జాతీయ పతాకాన్ని లాక్కొని ఎగురవేశారని గుర్తు చేశారు. ఇలా రెండు సంవత్సరల తర్వాత 1982 లో ఏప్రిల్ 29న కోర్టు కేసుకు హాజరై వస్తున్న జగన్మోహన్ రెడ్డిని హనుమకొండ ప్రధాన రహదారి పై అత్యంత క్రూరంగా నక్సలైట్లు హత్య చేశారని తెలిపారు .త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించి జాతి గౌరవాన్ని నిలబెట్టే క్రమంలో ప్రాణాలర్పించిన యువకిశోరం అని కొనియాడారు .ఇలాంటి వారి కొసం విద్యార్థిలు



నిరంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించినటువంటి వారిని స్మరించుకుంటూ భారత్ మాత సేవలో నిమగ్నమై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఫ్ ఎస్ కన్వీనర్ మృత్యుంజయ, నగర సంయుక్త కార్యదర్శి మహేష్, దివ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ తయారీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

- ఎగిసి పడ్డ మంటలు
- మంటలను ఆర్పిన
- అగ్నిమాపక సిబ్బంది
- తప్పిన ప్రాణాపాయం
- కోటి రూపాయలు నష్టం?



**మేడ్చల్- ఏప్రిల్ 29: (నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసరేగడి లో నిన్న అర్ధరాత్రి కేకేసి ఫ్యాన్ తయారీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కంపెనీలో మంటలు ఎగిసి పడ్డాయి. 5 ఫైర్ ఇంజన్లతో మంటలనుఆర్పేందుకు ప్రయత్నించారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో కోటి రూపాయల ఆస్తి నష్ట జరిగినట్లు తెలుస్తుంది. అయితే షార్ట్ సర్క్యూట్ జరిగిన సమయంలో కంపెనీలో కార్మికులు ఎవరు లేకపోవడంతో ప్రాణం నష్టం జరగలేదని తెలుస్తుంది. సాయంత్రం 6:30 ప్రాంతంలో





కార్మికులు తమ విధులను ముగించుకొని ఇంటికి ఇంటికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. రాత్రి 10:30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకోవడంతో ప్రాణ నష్టం జరిగిందా లేదాఅనుమానాలువ్యక్తమవుతున్నాయి ఫైర్ పర్మిషన్ ఉందా లేదా సంబంధిత అధికారులు తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కేకేసి ఫ్యాన్ తయారీ కంపెనీకి ఫైర్ పర్మిషన్ లేనట్లు తెలుస్తుంది. అగ్ని ప్రమాదం అనంతరం సంబంధిత అధికారులు ఫైర్ పర్మిషన్ ఉందా?లేదా? అని ప్రశ్నించగా మే 2 తేదీ వరకు చూపిస్తామంటూ సంబంధిత ఫ్యాని తయారీ కంపెనీ యజమానులు అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. హైడ్రా అధికారుల పరిశీలన అగ్ని ప్రమాదం జరిగిన కేకేసి ఫ్యాన్ తయారీ కంపెనీ హైడ్రా అధికారులు పరిశీలించారు. అగ్ని ప్రమాదం జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

# పాలిటెక్నిక్ అపూర్వ మిత్రుల మిత్రోత్సవం



**కొత్తగూడెం ఏప్రిల్ 29 నవభూమి ప్రతినిధి:** వారందరూ ఆయావృత్తుల్లో స్థిరపడ్డవారు కానీ అవన్నీ మర్చిపోయి 15 సంవత్సరాల క్రితం వారు కూర్చున్న క్లాసులో కూర్చుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మళ్లీ విద్యార్థులుగా మారిన సంఘటన రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చోటుచేసుకుంది. 2007-2010 సంవత్సరం సివిల్ డిప్లొమా బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 15ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా... పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా విచ్చేసినటువంటివారు ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్, మాజీ సివిల్ లెక్చరర్ వెంకటేశ్వర్లు, వరంగల్ పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ న్యూరి, ఫిజిక్స్ లెక్చరర్ వినోద్, డ్రాయింగ్ లెక్చరర్ సుబ్రహ్మణ్యం, విశ్రాంతి ఉద్యోగి పాషా, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను సన్మానించారు. ప్రిన్సిపాల్




సూచన మేరకు కళాశాల భవన మరమ్మతులకు తమ వంతు సహకరిస్తామన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన తమ తోటి విద్యార్థి నాగేశ్వరరావుకు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన సివిల్ హెచ్ ఓ డి సత్యనారాయణ రెడ్డికి నివాళులర్పించారు. మృతి చెందిన మిత్రుడి కుమారుడి విద్య అవసరాల కోసం లక్ష రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమం యొక్క సమన్వయకర్తలు మంతెన బాలకృష్ణ, బజార్, కీర్తి, స్వర్ణలత, సిద్ధార్థ రెడ్డి, చైతన్య, షబ్బీర్ తదితర విద్యార్థులు